

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన






# అనర్హులకు చెక్..

మెదక్, ఏప్రిల్ 5 : ఆహార భద్రతకార్డుల్లో అనర్హులను ఏరివేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. గతంలో జారీ అయిన రేషన్‌కార్డుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, పలు జిల్లాల్లో నకిలీ కార్డులు, ఆరు నెలలుగా రేషన్ సరుకు తీసుకోని వ్యక్తులను అనుమానితులుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఓ జాబితాను రూపొందించింది. జాబితాను దాన్ని ఇటీవల జిల్లాలోని రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులకు ప్రభుత్వం పంపింది. జాబితాపై జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నారు. అధికారులు విచారణ చేపట్టి, కార్డుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 30 శాతం విచారణను అధికారులు పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపించే పనిలో ఉన్నారు. ప్రక్రియ పూర్తయ్యాక జాబితాలోని అనర్హుల రేషన్ కార్డులను తొలగించే అవకాశాలున్నాయి.






### దేశ ప్రజల సంక్షేమం కోసం

## బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి : కలెక్టర్

మెదక్ (ప్రజాజ్యోతి )ఎప్రిల్ 05: జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించి

నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు,అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు కుల సంఘం నాయకులు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





## కాళేశ్వరం నీటితో 'కృత్రిమ ఇసుక' తయారీ

### అధికారుల కళ్ళుగప్పి ఆదివారం దందా

### ప్రజాప్రతినిధుల అండతో ఇష్టారాజ్యం..!

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

అక్రమార్కుల కాసుల కక్కుర్తికి కాళేశ్వరం జలాలు ఆవిరవుతున్నాయి. ఒకవైపు భానుడి భగభగలకు భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక రైతన్నలు విలవిలలాడుతుంటే, అక్రమ ఇసుక వ్యాపారులు మాత్రం చుక్క నీటిని

# చౌక దుకాణాల పనితీరు ఆదర్శం కలెక్టర్

- రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలన
- నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం
- అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ - పంపిణీ.
- జిల్లాలో 520 రేషన్ దుకాణాలు
- పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు
- ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా, ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) రేషన్ సరుకులను పొందాలి.
- ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా - ఈ నెల 30 వరకు పంపిణి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 05: మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనంక్షేత్రస్థాయిలో కనపడుతుందని,పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శ కంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ -04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం నీటితో 'కృత్రిమ ఇసుక' తయారీ

### అధికారుల కళ్ళుగప్పి ఆదివారం దందా - ప్రజాప్రతినిధుల అండతో ఇష్టారాజ్యం..!





నర్సాపూర్ (ప్రజాజ్యోతి) అక్రమార్కుల కాసుల కక్కుర్తికి కాళేశ్వరం జలాలు ఆవిరవుతున్నాయి. ఒకవైపు భానుడి భగభగలకు భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక రైతన్నలు విలవిలలాడుతుంటే, అక్రమ ఇసుక వ్యాపారులు మాత్రం చుక్క నీటిని కూడా వదలడం లేదు. నర్సాపూర్ మండలంలోని మహమ్మదాబాద్ ప్రవాహక ప్రాంతమైన కాళేశ్వరం కెనాల్ నీటిని ట్రాక్టర్ యంత్రాలతో తోడేసి, కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ పర్యావరణానికి సమాధి కడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేని ఆదివారం పూట అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండటంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీరి అండ చూసుకునే కొందరు వ్యక్తులు యథేచ్ఛగా కెనాల్ నీటిని వడగట్టి, ట్రాక్టర్ల సహాయంతో 'కృత్రిమ ఇసుకను' తయారు చేస్తున్నారు. రోజుకు మూడు నుంచి నాలుగు ట్రిప్పులకు తగ్గకుండా ఈ దందా సాగుతున్నా, క్షేత్రస్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.

**అడుగంటిన జలాలు.. ఆందోళనలో అన్నదాతలు**

ఎండలు మండుతుండటంతో భూమిలోని తేమ ఆవిరైపోతోంది. బోర్లన్నీ చుక్క నీరు పోయక వెక్కిరిస్తున్నాయి. పంట పొలాలు ఎండిపోతుంటే భవిష్యత్తు ఏంటో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కాళేశ్వరం నీటిని ఇసుక తయారీకి వృధా చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులారా.. ఈ అక్రమాల్ని ఆపలేరా? అని గ్రామస్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**సెలవు రోజే మరింత .... 'జోరు'**

అధికారులు విధుల్లో ఉండని ఆదివారం రోజును అక్రమార్కులు అదనుగా మార్చుకుంటున్నారు. తనిఖీలు ఉండవనే ధీమాతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాక్టర్ మిషన్ సాయంతో ఇసుకను కృత్రిమంగా తయారు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. పర్యావరణ ప్రేమికులు మొత్తుకుంటున్నా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు.

**పట్టనట్లు అధికార యంత్రాంగం**

గ్రామ కార్యదర్శి నుంచి ఎంఆర్ఓ వరకు అందరికీ సమాచారం ఉన్నా, రాజకీయ ఒత్తిళ్లతోనే మౌనం వహిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, కాళేశ్వరం కెనాల్ నీటిని వృధా చేస్తున్న కృత్రిమ ఇసుక కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలని, అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు

### శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 5 కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలుసకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతపరమైన ప్రదేశాన్ని అవమానించడం సరికాదు

### మెదక్ మిల్లీ అసోసియేషన్ తీవ్రంగా ఖండన

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 05 : మెదక్ లో జరిగిన ఘటనను మెదక్ మిల్లీ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. మతపరమైన ప్రదేశాన్ని అవమానించడం ద్వారా శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేయడానికి చేసిన ఈ ప్రయత్నం అత్యంత దురదృష్టకరం మరియు ఖండించదగినది.ఇస్లాం మతం ఎల్లప్పుడూ శాంతి, సహనం మరియు పరస్పర గౌరవాన్ని బోధిస్తుంది. ఇలాంటి అసాంఘిక చర్యలకు ఇస్లాంలో ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానం లేదు. మతపరమైన ప్రదేశాలు, విశ్వాసాలు పట్ల గౌరవం ప్రతి పౌరుడి బాధ్యతగా మేము భావిస్తున్నాము.ఇలాంటి ఘటనలు సమాజంలో ద్వేషాన్ని పెంచి, సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో శాంతి, సౌహార్దాన్ని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వదంతులను నమ్మకుండా శాంతిని కాపాడాలని మనవి చేస్తున్నాము.

# దేశ ప్రజల సంక్షేమం కోసం

## బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి కలెక్టర్



మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 05:
జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు,అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు కుల సంఘం నాయకులు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూబాబు జగజ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:
వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న తీరు ప్రశంసనీయమని తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు ఆయురారోగ్యాలతో పాటు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రియతమ ప్రజానాయకురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, జెగ్గ అశోక్ గౌడ్, రంగారెడ్డి, పాముండ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొడిపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిని చేసిన నాయకులు.

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 5
మాజీ మంత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఆదివారం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే సునీత రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడుతూ మంత్రిగా ఎమ్మెల్యేగా సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పుడు పరితపించే జన నాయకురాలు అన్నారు ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యల ఏజెండా గా నర్సాపూర్ సమస్యలను అసెంబ్లీ సభ వేదికలో గుంతెత్తి ప్రశ్నిస్తున్న మహా నేత ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్ సర్పంచులు ఎల్లం,



పట్లోళ్ల శ్రీనివాస్ ధనలక్ష్మి శేఖర్ కోలా శ్రీనివాస్ నాయక్ గణేష్ నాయక్ కుద్బుద్దీన్ , ఉప సర్పంచ్ ఆంజనేయులు అనాయకులు పోల నవీన్ కుమార్ సందీప్ కుమార్ సంజీవ్ అమర్ సింగ్ రాథోడ్,కొండల్ రెడ్డి, గౌరెడ్డి, , సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సారా ప్రతాప్ గౌడ్, రవి సాగర్ , గాదె మల్లేశం ,,మహబూబ్, రవి నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊరట్ల శివ , మాధవ రెడ్డి, సంగప్ప హరీష్ మహేష్ బాలకిషన్ మల్లేష్ సంతోష్ శ్రీనివాస్ యాదుల్ రాజు లక్ష్మణ్ బచ్చలి సుధాకర్ శ్రీకాంత్ ,వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

## రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 05
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రాం 119 వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడు ఎల్.మల్లారెడ్డి మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడుతూ భారత దేశ భవిష్యత్తు ముఖ్యంగా ఆయన చెప్పిన విషయాలపై అని చెప్పిన అంశాలపై ఆధారపడి పని చేస్తే భవిష్యత్తు పురోగమిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్ళ శ్రీనివాస్, సుంకరి కృష్ణత్, బాధ్యులు నరేందర్ రెడ్డి పంతులు రాజు సాయిశ్రీ పాల్గొన్నారు.

# ప్రజానాయకురాలు ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు

## మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:
నర్సాపూర్ ముద్దుబిడ్డగా, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన ప్రజానాయకురాలు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కి మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, సంక్షేమ పథకాలతో ప్రతి వర్గానికీ న్యాయం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తూ, ప్రజల సమస్యల



పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి సేవ చేస్తున్నారని కొనియాడారు.ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి, ప్రజల మధ్యే ఉండే నాయకత్వం సునీత లక్ష్మారెడ్డి దని, ఆమె సేవా స్ఫూర్తి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, ఆయురారోగ్యాలతో పాటు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు..

# జన హృదయ నేతకు జన్మదిన వేడుకలు

**భారీగా తరలి వచ్చిన బిఆర్ ఎస్ శ్రేణులు - నర్సాపూర్ గడ్డ సునీతా రెడ్డి అడ్డా**

**మండల అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా - యువత అధ్యక్షులు సంతోష్ రావు**

**కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు**



కొల్చారం(ప్రజాజ్యోతి )ఏప్రిల్ 5:
ఏడుపాయల వన దుర్గమ్మ ఆశీస్సులతో సునీతమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో బాబా ఫంక్షన్ హాల్ లో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నా రు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ మాట్లాడుతూ ఏడుపాయల వన దుర్గ మాత ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. నర్సాపూర్ గడ్డ సునీత లక్ష్మారెడ్డి అడ్డ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే నాయకురాలు సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, స్వామి, యోహాన్, మండల యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ఇంద్రసేనారెడ్డి,కాశీనాథ్, వేమారెడ్డి, రమేష్, మహేష్, చిట్యాల యాదయ్య, గౌరీ శంకర్, కరెంటు రాజా గౌడ్, చెన్నయ్య, చిన్న రాములు, దుర్గాప్రసాద్ గౌడ్, ఎండుగుల కృష్ణ, చింతల కృష్ణ, సత్యనారాయణ, కలాలి రాజా గౌడ్, ఆరే రవీందర్, అరిగె విజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, కొమ్ముల శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, ప్రభాకర్,ప్రశాంత్ , వెంకట్ రామ్ రెడ్డి, ఈశయ్య, ఇతర నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఘటనపై బీఆర్ఎస్ ఫైర్

## - తూప్రాన్ లో భారీ నిరసన



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:
గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాలు స్థానిక బస్టాండ్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.గజ్వేల్లో కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు నాని వెంకట్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉధృతంగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కార్యాలయంపై దాడి కాదని, ప్రజాస్వామ్యంపై దాడి, తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్కు పాల్పడుతోందని ఆరోపిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా, అధికారంలోకి రావడానికి ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా ముగిసిన అఖండ హరినామ సప్త

**అతిథిగా విచ్చేసిన శ్రీ.శ్రీ.శ్రీ సద్గురు అంబదాస్ మహారాజ్**





ప్రజా జ్యోతి రేగోడు ( ఏప్రిల్ 5 )
రేగోడు మండల కేంద్రంలోని మర్పల్లి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద గత వారం రోజులుగా అఖండ హరినామ సప్త భజన హరి భజన,భక్తి పరవశంతో మర్పల్లి గ్రామంలో అఖండ హరినామ సప్త మహోత్సవానికి శ్రీ సద్గురు అంబదాస్ మహరాజు గారు ముఖ్యఅతిథిగా హాజరై హరిపాట్ పారాయణం చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దైవచింతనలై ధర్మ మార్గంలో మంచి నడవడికతో ముందుకు సాగాలని ప్రతిరోజు దైవచింతలలో పాల్గొనాలని అలాగే సనాతన హైందవ ధర్మాన్ని కాపాడాలని హిత బోధ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమము గత వారం రోజులుగా ప్రతిరోజు ప్రతిరోజు కీర్తన భజన కార్యక్రమాలు కాల కీర్తన హరి పాట జరిగింది ఏడు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈరోజు చివరి రోజు గ్రామంలో పురవీధుల గుండా పూలతో అలాగే తులసి కుండిలతో గ్రామం మొత్తము ఊరేగింపుగా ఆటపాటలతో భజన కార్యక్రమాలతో జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలులో భక్తులు మహిళలు అందరు పాల్గొన్నారు

# అక్రమ రేషన్ రవాణాకు బ్రేక్

## - 29 టన్నుల బియ్యం పట్టివేత

**తూప్రాన్ ఎస్ఐ గంగారాజు**



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:
మెదక్ జిల్లా తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి భారీ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్నారు. వాహనాల తనిఖీల సమయంలో హైదరాబాద్ నుంచి గుజరాత్ వైపు వెళ్తున్న జూ 25 జాజ 9837 నంబర్ లారీని ఆపి తనిఖీ చేయగా, సుమారు 29 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. నమ్మదగిన సమాచారంతో ముందుగానే అప్రమత్తమైన పోలీసులు టోల్ ప్లాజా వద్దే లారీని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ ఎస్ఐ గంగారాజు వివరాలు ఇలా ఉన్నాయి పట్టుకున్న బియ్యాన్ని పోలీస్ స్టేషన్కు తరలించామని, వెంటనే సివిల్ సప్లయ్స్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు అయన తెలిపారు. లారీని సీజ్ చేసి డ్రైవర్ మరియు యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ గంగారాజు తెలిపారు.

# మహనీయుడికి ఘన నివాళులు

**-మల్కాపూర్లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**-గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:
దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు, దళిత సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, దళితుల అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ ఆలోచనలు, మార్గదర్శకత్వం అందరికీ ఆదర్శంగా నిలవాలని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, మాజీ సర్పంచ్ పుష్పలత, పంచాయతీ సభ్యులు, వేణుగోపాల్, రేఖ నాగరాజు గౌడ్, సరిత పరమేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత, లావణ్య, వీవోఏ సంతోష్, ఆశ వర్కర్ ఇందిరా, గోపాలమిత్ర అశోక్ తదితరులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## వైభవంగా దుర్గమ్మ దేవతకు బోనాలు



**అల్లాదుర్గం ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం..బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం దుర్గమ్మ దేవతకు వైభవంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను పూలదండలు, వేపకొమ్మలతో అందంగా అలంకరించి గ్రామ పురవీధుల గుండా ఆటపాటలతో డప్పు చప్పుల నడుమ దుర్గమ్మ దేవతకు గోవిందా అని స్మరించుకుంటూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాలు తిలకించడానికి వందలాది మంది భక్తుల తరలివచ్చారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్5**
మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ పంచాయితీ లో జగ్జీవన్ రావ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సేవకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరువలేనివని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్ మురళి నాయక్ ప్రశాంత్ మాధవి మహేష్ బొంతమ్మ సంగప్ప నాయకులు కిషోర్ గౌడ్ హరీష్ అనిల్ కరోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే సొంతింటి కల సాకారం

**నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో చందా శాంత ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదవాడి సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్,గోమారం మాధవ్ రెడ్డి,లచ్చిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,సర్పంచ్ ఆలేటి ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి,వెంకటేష్,మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,రాంపల్లి జైపాల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,సురేందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,సతీష్ రెడ్డి,గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో 'కుల' గజ్జి

**విద్యార్థులపై ఉపాధ్యాయుడి కర్కశత్వం**

**'మీరు నా బూటుతో సమానం' అంటూ గిరిజన విద్యార్థులపై దూషణలు**

**తప్పు కప్పిపుచ్చేందుకు ప్రిన్సిపాల్ యత్నం.. ఎన్ఎస్‌యూఐ నాయకులపై పోలీసులతో బెదిరింపులు**

**మెనూ మాయం.. సౌకర్యాలు శూన్యం.. కౌడిపల్లి గిరిజన పాఠశాలలో దారుణం**



**కౌడిపల్లి, మెదక్ (ప్రజాజ్యోతి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల పట్ల కొందరు ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్న తీరు కలకలం రేపుతోంది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కులం పేరుతో దూషిస్తూ, విద్యార్థులపై భౌతిక దాడులకు పాల్పడుతుండటం విస్మయానికి గురిచేస్తోంది. సోషల్ టీచర్ ఉదయ్ కుమార్ తమను దారుణంగా వేధిస్తున్నాడంటూ గిరిజన విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. పాఠశాలలోని సమస్యలను తెలుసుకునేందుకు ఎన్ఎస్‌యూఐ నాయకులు చార్ల ఆంజనేయులు ఆదివారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆవేదనను వెళ్లగక్కారు. "మీకు తినడానికి తిండి లేకే ఇక్కడికి వస్తున్నారు".. మీరు నా బూటుతో సమానం" అంటూ ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్ అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. చిన్న చిన్న విషయాలకే విచక్షణారహితంగా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధ్వాన్నంగా మెనూ.. అందని బార్బర్ చార్జీలు**

పాఠశాలలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ అమలు కావడం లేదని విద్యార్థులు ఆరోపించారు. నాణ్యమైన భోజనం అందక, కనీసం బార్బర్ చార్జీలు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. సమస్యలను ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

**ప్రిన్సిపాల్ అత్యుత్సాహం.. పోలీసులతో బెదిరింపుల యత్నం**

ఈ వ్యవహారంపై ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఫణికుమార్‌ను ఎన్ఎస్‌యూఐ నాయకులు వివరణ కోరగా, ఆయన అత్యుత్సాహం ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు ఉదయ్‌ను వెనకేసుకొస్తూ, నాయకులపైనే దురుసుగా ప్రవర్తించారు. అంతటితో ఆగక, పోలీసులను పిలిపించి విద్యార్థి నాయకులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేశారు. దీంతో నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము విద్యార్థులకు న్యాయం చేయడానికి వచ్చామని పోలీసులకు స్పష్టం చేశారు.

**సస్పెండ్ చేయాల్సిందే!**

వెంటనే ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఫణికుమార్, సోషల్ టీచర్ ఉదయ్ కుమార్‌లను సస్పెండ్ చేయాలని విద్యార్థులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాడతామని ఆంజనేయులు ముదిరాజ్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు నితీష్, సునీల్ యాదవ్, అర్జున్, సాయికుమార్, ప్రవీణ్, అర్చన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**అల్లాదుర్గం ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం.. భారత స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వేడుకలు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ గంధాలి రవి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిపారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కృషిచేసిన మహానీయుడని, ఆనాటి కేంద్ర మంత్రివర్గంలో ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. అలాగే మండల కేంద్రమైన అల్లాదుర్గంలో జగ్జీవన్ రావ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ప్రజా సేవకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరువలేనివని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యకుమార్, మోహన్ రాథోడ్, క్రాంతి కుమార్ తదితరులున్నారు.

## యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లింగాజిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన యతిన్ ట్రస్ట్ చైర్మన్ మెగావత్ రవి నాయక్ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించడం లక్ష్యంగా,యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని,గ్రామానికే పరిమితం కాకుండా మండలానికి జిల్లా వ్యాప్తంగా యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి అని తెలిపారు.అనుభవజ్ఞులైన వైద్య బృందంచే గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి,ఉచితంగా మందులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అమృత అశోక్ గౌడ్,ఉపసర్పంచ్ గన్యా నాయక్,గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు,నాయకులు అరవింద్ గౌడ్,రాజు,రమేష్,శేఖర్, శ్రీనివాస్,మెగావత్ రమేష్,గ్రామ పెద్దలు రాయిని రాములు,వెంకటేష్ గౌడ్,ఎరుకలి ఎల్లం,రాయిని యాదగిరి,రామావత్ గేమియా చెంది దుర్గయ్య గ్రామ యువకులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# స్వాతంత్ర సమర యోధుడు, రిజర్వేషన్ల పరిరక్షుడు డా.బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి న్యూస్)**
పస్తాపూర్ జగ్జీవన్ రామ్ కుడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలో అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు దళిత ఉద్యమ నేత. రిజర్వేషన్ల పరిరక్షుడు. ఆధునిక భారతదేశ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన వైతాళికుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ గారు దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన, మీ మేలును మేము మరువ లేమయ్య, మీరు ఎల్లప్పుడూ మా మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మీరు జగతికే జగ్జీవం అయ్యారు. భారతదేశంలో అత్యధిక కాలం కేంద్రమంత్రిగా పనిచేసిన అపజయంలేని రాజకీయ నాయకుడు డా బాబు జగ్జీవన్ రామ్ గారు అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లను రక్షణ కవచంలా మారి కాపాడిన బాబు జగ్జీవన్ రామ్ గారు బాబూజీ గారికి ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మాదిగ జహిరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, జయరాజు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, టింకు మాదిగ జహీరాబాద్ మండల అధ్యక్షులు, మైకల్ ఝరాసంగం మండల అధ్యక్షులు, నిర్మల్ మొగుడంపల్లి అధ్యక్షులు, సూకుమార్,కిట్టు, డింపుల్, దిలీప్, అబ్రహం, అజయ్, దానియేల్,హేబెల్, వినోద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**-బొమ్మ రెడ్డి గూడెం లో బాబూజీ జయంతి వేడుకల సందర్భంగా జైపాల్ నాయక్**

**-యువత మహానీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలని హితవు**

**అందోలు, ఏప్రిల్05, (ప్రజాజ్యోతి)**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా బాబు జగ్జీవన్ రామ్ సుప్రసిద్ధుడని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి పురస్కరించుకొని ఆదివారం చౌటకూర్ మండలం బొమ్మ రెడ్డి గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన స్వాతంత్ర్య సమర యోధుడు, సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ మూర్తి, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని




కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో నేటి ఈతరం యువత ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, వార్డు సభ్యులు సుభాష్, మాజీ బిహెచ్ఎల్ విశ్రాంత ఉద్యోగి శంకర్ నాయక్, ఆర్ఎంపీ డాక్టర్ రమేష్, రాజ్ కుమార్, విజయ్, సంతోష్ నాయక్, విగేష్, బొమ్మరాజు శ్రీనివాస్, సర్వన్ నాయక్, మూడ్ రాజు, ప్రభు, ఆంజనేయులు, మోక్ష జైపాల్ నాయక్ లు పాల్గొన్నారు.

# డా.బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా వారి ఘన నివాళులు అర్పించిన జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి న్యూస్)**
డా.బాబు జగ్జీవన్ రావ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు భాస్కర్, సర్పంచులు మచ్చేందర్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు జగదీశ్, చిన్న రెడ్డి, విజయ్, సురేష్, స్వామి దాస్, మండల బిసి సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, నాయకులు బాల్ రాజ్, ఆశప్ప, శ్రీకాంత్, అనిల్, రాజు రాయిపల్లి (డి ) ఉప సర్పంచ్ స్వామిదాసు తదితరులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఒక ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు అంటరాని వారిగా పరిగణించబడే వర్గానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఉన్న అఖిల భారత నిమ్న వర్గాల లీగ్‌ను స్థాపించడంలో ఆయన కీలక పాత్రపోషించారు. ఆయన జవహర్‌లాల్ నెహ్రూ మధ్యంతర ప్రభుత్వపు మొదటి మంత్రివర్గంలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా పని చేశారు మరియు అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా ఆయన 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా మరియు తరువాత 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా పనిచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దళిత దిగ్గజంగా ఎదిగిన ఆయనను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా బాబూ జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం**

**హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**



**జహీరాబాద్, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి న్యూస్)**
నియోజకవర్గ మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకుని హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాలకు ఆశాకిరణం సామాజిక పోరాటాలకు మార్గదర్శకం సమానత్వం కోసం పాటుపడిన నాయకత్వం ప్రజాప్రతినిధిగా చేసిన సేవ ఆదర్శనీయం స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు స్వాతంత్ర్య సమరయోధుడిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి సమా నత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్ రామ్ గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి 'బాబూజీ'

**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం**



**అందోలు, ఏప్రిల్05, (ప్రజాజ్యోతి):**
స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొంటూనే బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి చేస్తూ పేదలకు పెన్నిధిగా పేరుగాంచిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీబీ నాగభూషణం అన్నారు. ఆదివారం జోగిపేట పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద బాబు ఏర్పాటుచేసిన జగ్జీవన్ రామ్ ప్రత్యేక చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అనగారిన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ దళిత జాతి అభివృద్ధి కొరకు కృషి చేసి బాబూజీగా జగ్జీవన్ రామ్ పిలవబడ్డాడు అన్నారు. భారతదేశానికి ఉప ప్రధానిగా మంత్రిగా భారత ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు ఎన్నో పథకాలను, జీవోలను తెస్తూ పేద వర్గాలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసిన గొప్ప రాజకీయ దురందరుడు అని కీర్తించారు. సమాజంలో చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలను అందించే విధంగా పథకాలను రూపకల్పన చేస్తూ భారతదేశానికి ఎనలేని సేవ చేసిన మహా నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని, ఇలాంటి మహనీయులను వారి ఆశయాలను నేటి కాలానికి పరిచయం చేస్తూ రాబోయే కాలానికి మనమందరం వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఇలాంటి జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన చేసి మారుమూల గ్రామాలకు వారి ఆశయాలను తెలియజేయాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, ఆరిటీ క్యాల శంకరయ్య, పొట్టి పల్లి మొగులయ్య, మాజీ కౌన్సిలర్ సంతోష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ)

**- ప్రజల హక్కు పారదర్శకతకు పునాది**

**-ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**

**-రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 5:** ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు ఉండాలి, ఆ హక్కును బలపరిచే ముఖ్యమైన చట్టం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని పొందే అధికారం కలిగారన్నారు. ఆర్టీఐ చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుందని అన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన కొన్ని సమాచారం ఇవ్వరని స్పష్టం చేశారు.

### ఆర్టీఐ అంటే ఏమిటి

ఆర్టీఐ అనగా సమాచారం పొందే హక్కు. ఈ చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు ఎలా పని చేస్తున్నాయి, నిధులు ఎలా వినియోగిస్తున్నారు. వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

### ఎందుకు అవసరం


ప్రభుత్వంలో పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గించడంలో సహాయం చేస్తుంది. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలుగుతుంది. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయడానికి ప్రేరణనిస్తుంది. ఆర్టీఐ ఎలా దరఖాస్తు చేయాలి? సాధారణ కాగితంపై లేదా ఆన్‌లైన్ ద్వారా

### ఆర్టీఐ దరఖాస్తు చేసుకోవచ్చు.

సంబంధిత శాఖకు ప్రశ్నలు స్పష్టంగా రాయాలి. చిన్న ఫీజు సాధారంగా రూ.10 చెల్లించాలి. 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి.

### ఏ సమాచారాన్ని ఎందవచ్చు

ప్రభుత్వ పథకాల వివరాలు, ఖర్చుల లెక్కలు, నియామకాలు, టెండర్లు, ప్రజలకు సంబంధించిన సేవల వివరాలు అడగవచ్చు. 30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడలరైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ), 2005 ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే నిరాకరించినట్లేగా పరిగణిస్తారు. ఫస్ట్ అప్పీల్ మీరు అప్లికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజులు పూర్తయ్యాక సంబంధిత విభాగంలోని ప్రథమ అప్పీలు ఉన్నత అధికారి దగ్గర అప్పీల్ వేయాలి, ఇది సాధారణంగా అదే కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారికి అందజేయాలి. సెకండ్ అప్పీల్ ఫస్ట్ అప్పీల్‌కు సరైన సమాధానం రాకపోతే 90 రోజుల్లో కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ వేయాలి. ఫిర్యాదునేరుగా కూడా మీరు సమాచార కమిషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వవచ్చు. అప్లికేషన్ తీసుకోకపోతే ఫీజు అనవసరంగా అడిగితే సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తే జరిమానా ఆర్టీఐ అధికారి (పి.ఐ.ఓ) తప్పు చేసినట్లయితే రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. పరిహారం మీకు నష్టం జరిగితే, కమిషన్ పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు అని అన్నారు.




# ఉస్మాన్ నగర్ భూముల వేలం

## ఎకరం రూ. 39 కోట్లు!

**రామచంద్రపురం ఏప్రిల్ 5 ప్రజజ్యోతి**

తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంలో మరో భారీ వేలానికి తెర లేచింది. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ద్వారా సంగారెడ్డి జిల్లాలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన ఉస్మాన్ నగర్లో భూముల విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఐటీ కారిడార్‌కు అతి సమీపంలో, గచ్చిబౌలి మరియు తెల్లాపూర్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు ఆనుకుని ఉన్న ఈ భూములకు భారీ డిమాండ్ నెలకొనే అవకాశం ఉంది. రామచంద్రాపురం మండలం, ఉస్మాన్ నగర్ పరిధిలోని సర్వే నంబర్ 30లో ఉన్న సుమారు 15.81 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేస్తోంది. ఇందులో రెండు ప్రధాన ప్లాట్లు ఉన్నాయి:ప్లాట్ 1) 10.09 ఎకరాలు (సుమారు 48,835 చదరపు గజాలు)ప్లాట్ 2)5.72 ఎకరాలు (సుమారు 27,685 చదరపు గజాలు)ప్రభుత్వం ఎకరాకు రూ. 39 కోట్లుగా కనిష్ట ధరను (Reserve Price) నిర్ణయించింది. ఈ లెక్కన కేవలం ఈ రెండు ప్లాట్ల ద్వారానే ప్రభుత్వానికి కనీసం రూ. 600 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా.బహుళ వినియోగ జోనింగ్ (Multi-Use Zoning)ఈ భూముల ప్రత్యేకత ఏమిటంటే, ఇవి 'మల్టీ-యూజ్' జోనింగ్ కింద ఉన్నాయి. అంటే, వీటిని కొనుగోలు చేసిన వారు బహుళ అంతస్తుల నివాస సముదాయాలు (Apartments/Gated Communities), వాణిజ్య కేంద్రాలు (Shopping Malls), లేదా ఐటీ కంపెనీల నిర్మాణానికి ఉపయోగించుకోవచ్చు. ఎలాంటి ఆటంకాలు లేని క్లియర్ టైటిల్ భూములు కావడంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు ఈ వేలంపై కన్నేశాయి. వేలం మరియు రిజిస్ట్రేషన్ వివరాలు ఆసక్తి గల బిడ్డర్లు ఆన్‌లైన్ ద్వారా ఈ వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ విడుదల : ఏప్రిల్ 5, 2026.ప్రీ-బిడ్ సమావేశం: ఏప్రిల్ 16, 2026. బిడ్డర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తారు.రిజిస్ట్రేషన్ గడువు: ఏప్రిల్ 22, 2026 సాయంత్రం 5 గంటల వరకు.ఈ-వేలం తేదీ: ఏప్రిల్ 23, 2026.మొదటి ప్లాట్ వేలం: ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు.రెండవ ప్లాట్ వేలం: మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు.

### ఎలా దరఖాస్తు చేయాలి?

బిడ్డర్లు ?1,180 చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలి. అలాగే ఒక్కో ప్లాట్‌కు ?5.00 కోట్ల చొప్పున ధరావత్తు సొమ్ము (EMD) చెల్లించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం tgiic.telangana.gov.in లేదా mstcecommerce.com వెబ్‌సైట్‌లను సంప్రదించవచ్చు. రాష్ట్ర ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వేలం, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ సత్తాను మరోసారి నిరూపించనుంది.గతంలో కోకాపేట మరియు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరా ధర ?100 కోట్లు దాటిన నేపథ్యంలో, ఇప్పుడు ఉస్మాన్ నగర్‌పై రియల్ ఎస్టేట్ దిగ్గజాల దృష్టి పడింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్ (ORR)కు దగ్గరగా ఉండటం వల్లన అందరి దృష్టి ఇప్పుడు ఈ భూములపైనే ఉంది.

# తాటిముంజల్ రుచితో పాటు ఆరోగ్యానికి శ్రేయస్సు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 5**

వేసవి కాలం వచ్చేసింది అంటే మనకు గుర్తొచ్చే సహజ శీతల పానీయాల్లో తాటిముంజల్ తాటి కాయలోని ముద్ద ఒకటి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా లభించే ఈ సహజ ఆహారం రుచితో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన వరం తాటిముంజల్. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఈ సహజ ఆహారాన్ని మన రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. తాటిముంజల్ ప్రత్యేకత తాటిముంజల్ తాటి చెట్టు ఫలంలో ఉండే తెల్లటి, జెల్లీ లాంటి గుజ్జు. ఇది సహజంగా చల్లదనం కలిగించే లక్షణం కలిగి ఉంటుంది. తేలికగా జీర్ణమయ్యే గుణం ఉండటంతో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ తినవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు శరీరానికి చల్లదనం, వేసవి వేడిని తగ్గించి శరీరాన్ని కూల్‌గా ఉంచుతుంది. డీహైడ్రేషన్ నివారణ నీటి శాతం ఎక్కువగా ఉండటంతో దాహాన్ని తీరుస్తుంది. జీర్ణశక్తి మెరుగుదల గ్యాస్, అజీర్ణం సమస్యలను తగ్గిస్తుంది. చర్మానికి మేలు స్కిన్‌కు నేచురల్ గ్లో ఇస్తుంది. బరువు నియంత్రణ తక్కువ క్యాలరీలతో ఉండటంతో డైట్‌లో ఉపయోగకరం. తాటిముంజల్‌ను నేరుగా తినవచ్చు. అలాగే పాలు, చక్కెరతో కలిపి జ్యూస్ లేదా శర్బత్‌లా తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. కొన్ని చోట్ల ఐస్‌క్రీమ్‌లలో కూడా వాడుతున్నారు.

# రైతు సంఘం జిల్లా మూడవమహా సభలను విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షుడు కే.రాజయ్య



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

ఈనెల 20,21న జరిగే తెలంగాణ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు కే రాజయ్య ఈరోజు కొండాపూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కల్తీ విత్తనాలు ,ఎరువులు, రైతుల గిట్టుబాటు ధర కోసం, రుణాల కోసం అనేక ఆందోళన చేసి రైతుల పక్షాన పోరాడుతున్న సంఘం తెలంగాణ రైతు సంఘం అని ఆయన అన్నారు,, ప్రభుత్వం అనేకమందికి రైతులకు గతంలో అసైన్మెంట్ భూమి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ పొజిషన్లు సూపీయకపోవడంతో అనేకమంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులందరికీ ఆన్లైన్లో పేరు నమోదు చేసి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క మహాసభలోరాబోయే రోజులలో రైతు ఎదుర్కొంటున్నసమస్యలపై చర్చించి. భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని అందుకోసం ఈనెల 20 21వ తేదీలలో కొండాపూర్ మండల కేంద్రంలో జరిగే తెలంగాణ రైతు సంఘం మూడో మహాసభలను జిల్లాలోని రైతాంగమంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూషణం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటివనరులకు జీవం పోసిన నీలం మధు ముదిరాజ్

## -తిమ్మక్క చెరువుకు పునర్జన్మ... మత్స్యకారుల జీవితాల్లో వెలుగు



పటాన్ చెరు/ ప్రజాజ్యోతి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ మరోసారి తన సేవా దృక్పథాన్ని నిరూపించారు. రాజకీయాలు కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో తోడుండడమే అసలైన నాయకత్వమని ఆయన కార్యాచరణ స్పష్టంగా చూపించారు పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు పునరుద్ధరణ కార్యక్రమం తన సొంత నిధులతో చేపట్టారుగత కొంతకాలంగా తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో పూర్తిగా కప్పుకుపోయి, చెరువు తన సహజ స్వరూపాన్ని కోల్పోయింది. నీటిమీద మొక్కలు విస్తరించడం వల్ల నీటిలో ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా తగ్గిపోయాయి. ఫలితంగా చేపలు చనిపోవడం ప్రారంభమైంది. చెరువుపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారుల పరిస్థితి దారుణంగా మారింది. వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోవడంతో వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది. ఈ సమస్యను పరిష్కరించాలంటూ మత్స్యకారులు పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ స్పందన రాలేదు. చివరకు వారు నీలం మధు ముదిరాజ్‌ను కలిసి సమస్యను విన్నవించారు వారి బాధను విన్న వెంటనే ఆయన స్పందించారు. ప్రభుత్వ నిధులు లేదా అధికారుల చర్యల కోసం ఎదురు చూడకుండా, స్వంత నిధులతోనే సమస్యను పరిష్కరించాలనే నిర్ణయం తీసుకున్నారు .యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజులుగా జేసీబీ యంత్రాలతో చెరువును శుభ్రపరిచే కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. చెరువులోని మొక్కలను తొలగించడంతో నీటి ప్రవాహం పునరుద్ధరించబడుతోంది. త్వరలోనే చెరువు పూర్తిగా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందనుంది. నీలం మధు ముదిరాజ్ చేసిన ఈ సేవకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాలను గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువు శుభ్రం కావడంతో మళ్లీ చేపలు పెరుగుతాయని, తమ జీవనోపాధి పునరుద్ధరించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం, అర్జున, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా

## -పటాన్‌చెరులో బీఆర్ఎస్ నాయకుల నివాళులు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

పటాన్‌చెరు పట్టణంలో మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల తో కలిసి బీఆర్ఎస్ నాయకుడు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రాం భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, వారికి సామాజిక న్యాయం అందించేందుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సేవాభావం, న్యాయం




వంటి విలువలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, మెట్టు కుమార్, గూడెం మధు, రుద్రారం శంకర్, విజయ్ కుమార్, శ్రీరాములు, వెంకటేష్, దీప్లా శంకర్, రాజు, అశోక్, చందు, నర్రా భిక్షపతి, హశాం, కొండల్, విజయ్, మెట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా గోవర్ధన్ రెడ్డి

## -బొంతపల్లి గ్రామంలో ఆర్థిక సహాయం అందజేత

గుమ్మడిదల/ప్రజాజ్యోతి

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఎల్లకొల్ల ఎల్లయ్య, ఎల్లకొల్ల చిన్న నరసింహ, రామగళ్ళ రాజు, మరిగాని నరసింహ, నర్సాపురం లక్ష్మి తదితరులు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన ఆయన, చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో



వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని, ఇలాంటి సమయంలో పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తన వంతు సహాయంగా అందించిన ఈ నిధులు వారికి కొంత ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. అదేవిధంగా, అవసరమైనప్పుడు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, కౌన్సిలర్ లు సురభి కుమార్ గౌడ్, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, సత్యనారాయణ, వినోద్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు భారత ప్రజలఆశాజీవి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహణ



కల్హేర్. 5. ఏప్రిల్ ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్‌లోని ప్రతి గ్రామంలో ఊరువాడ తేడా లేకుండా దళిత బంధు పేదల పెన్నిధి ఆశాజీవి. దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో వాడ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా మహానుభావుడైన డాక్టర్ జగ్జీవన్ రామ్ నిర్వహించుకున్నారు భారత దేశానికి చేసిన సేవలను. స్వతంత్ర పోరాటంలో మరియు అంటరానితనం సమస్యను రూపుమాపడంలో ఉండి ప్రతి ఒక్కరికి అందరూ ఒక్కటే అని నినాదాన్ని గుర్తించిన మొదటి వ్యక్తి. అడుగుజాడల్లో నడవాలని వక్తలు యువతకు సూచించారు.

# కుస్తీ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ జైపాల్ రాపర్తి

కల్హేర్. 5.ఏప్రిల్. ప్రజా జ్యోతి...



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండలం రాపర్తిలో గ్రామం లో ఆదివారం రాళ్ల కుంట శ్రీ ఆంజనేయ ముక్తి ఆంజనేయ. ఆలయంలో నరికేళం కొట్టి కుస్తీ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ జైపాల్, ఆయన మాట్లాడుతూప్రతి సంవత్సరం అది దేవుని ఆశీస్సులతో పండగ జరుపుకుంటామని కుస్తీ పోటీలు కూడా అట్టహాసంగా నిర్వహిస్తామని కుస్తీ పోటీలకు జిల్లాల నుంచి కాకుండా మహారాష్ట్ర- కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్ల యోధులు అధిక చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధుల్లో పిల్లలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై రెవెన్యూ ఉక్కుపాదం

**6.వాహనాలు సీజ్ - ఒక జెసిబి ఐదు ట్రాక్టర్లను సిజ్ చేసిన తహసిల్దార్ అశోక్**



కొండాపూర్ ప్రజా జ్యోతి

మండల పరిధిలోని గారకుర్తి గ్రామ శివారులో ఉన్న వాగులో ఆదివారాన్ని అదులు చేసుకొని అనుమతులు లేకుండా ఒక జెసిబి ఐదు ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామానికి తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు నమ్మదగిన సమాచారం మేరకు అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి ఒక జెసిబి ఐదు ట్రాక్టర్లను సిజ్ చేశారు. సిజ్ చేసిన వాహనాలను పోలీస్ సహాయంతో కొండాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ సెలవు దినాలను అదనుగా చేసుకొని కొండాపూర్ మండల పరిధిలోని ఎంతటి వారైనా ఏ గ్రామమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, ఎర్ర మట్టి రాత్రి వేళల్లో లేదా పగలు తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలను స్విచ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# భారతదేశ దళిత మణిరత్నం దళిత బంధువు జయంతి సందర్భంగా మార్పు. ఓర్పు.అతని జీవితం ఒక దిక్కు సూచి



కల్వ్ ర్. 5.ఏప్రిల్. ప్రజా జ్యోతి.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీగా పిలవబడే) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు, దీర్ఘకాలిక కేంద్ర మంత్రి మరియు 1979లో ఉపప్రధాని. బీహార్‌లో చమార్ కులంలో జన్మించిన ఆయన జీవితం సామాజిక న్యాయం, కుల వివక్షకు వ్యతిరేక పోరాటానికి చిహ్నం. ?

**ప్రారంభ జీవితం**

ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వా గ్రామంలో శోభి రామ్, వాసంతి దేవి కుమారుడిగా జన్మించారు. తండ్రి మరణం తర్వాత కుల వివక్ష ఎదుర్కొన్నప్పటికీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి బీ.ఎస్సీ. పూర్తి చేశారు. ఆయన విద్యావకాశాల్లో వివక్షకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ?

**రాజకీయ ప్రవేశం**

1935లో అఖిల భారత అణగారిన వర్గాల లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారు. 1946లో నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన కార్మిక మంత్రిగా నియమితులయ్యారు. ?

**మంత్రి పదవులు**

కార్మిక (1946-52), సమాచారం (1952-56), రవాణా-రైల్వేలు (1956-62), ఆహార-వ్యవసాయం (1967-70), రక్షణ (1970-74, 1977-79) వంటి శాఖలు నిర్వహించారు. హరిత విప్లవం, 1971 ఇండో-పాక్ యుద్ధంలో (బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం), 1974 కరువు సమయంలో కీలక సేవలందించారు. భారతదేశంలో అతి దీర్ఘకాలిక క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ?

**తాజా ఘట్టాలు**

1977లో కాంగ్రెస్ విడిచి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ స్థాపించి జనతా పార్టీలో ఉపప్రధానిగా పనిచేశారు. 1981లో కాంగ్రెస్ (జె) పార్టీ ఏర్పాటు చేశారు. 1952 నుంచి 1986 మరణం వరకు 40ం సంవత్సరాలు లోక్‌సభ సభ్యులుగా ఉన్నారు. ?

**మరణం, వారసత్వం**

జూలై 6, 1986న ఢిల్లీలో మరణించారు; స్మారకం 'సమతా స్థల్'. జయంతి 'సమతా దినోత్సవం'గా జరుపుకుంటారు. భారతరత్నానికి డిమాండ్లు ఉన్నాయి; ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. 1977 ఎన్నికల తర్వాత జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు డా. బాబు జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అవకాశం దక్కలేదు, ఎందుకంటే మొరార్జీ దేశాయ్‌తో పోటీలో వారు వాపు చేసి వెనక్కి తగ్గారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి, ఎన్నికల ముందు మాత్రమే విడిచి సీ.ఫ.డ.పార్టీ ఏర్పాటు చేసి జనతా కూటమికి మద్దతు ప్రకటించారు. జయప్రకాశ్ నారాయణ్, అచార్య కృపాలాని వంటి నాయకులు మొరార్జీ దేశాయ్‌ను ఎంపిక చేశారు, ఎందుకంటే ఆయనకు ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అనుభవం ఉండటంతో పాటు ఎమర్జెన్సీకి పూర్తిగా వ్యతిరేకిగా ఉన్నారు. ?

**ప్రధాన కారణాలు**

వోటు విభజన భయం: జగ్జీవన్ రామ్ పోటీ పడితే జనతా పార్టీలో వోట్లు విభజన అవుతాయని, మొరార్జీకి అనుకూలం అవుతుందని భావించి వాపు చేశారు. ?

కుల వివక్ష: దళిత నేపథ్యం కారణంగా ==, జనసంఘ్ వంటి వర్గాల నుంచి మద్దతు లభించకపోవడం, "వివక్ష" రాజకీయాలు ప్రభావం చూపాయి. ?

ఎమర్జెన్సీ అనుబంధం: ఎమర్జెన్సీ పూర్తి కాలం ప్రభుత్వంలో ఉండటం వల్ల విశ్వసనీయత తగ్గిందని జ్పీ, కృపాలాని భావించారు. ?

**పరిణామాలు**

జగ్జీవన్ రామ్ ఉపప్రధాని, రక్షణ మంత్రిగా (1977-79) పనిచేశారు. 1979లో మొరార్జీ రాజీనామా తర్వాత చరణ్ సింగ్‌తో మరోసారి పోటీ పడ్డా ప్రధాడా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరంలో అంటరాని వర్గాల సంక్షేమానికి ముఖ్య పాత్ర పోషించారు. 1930ల నుంచి వారి పోరాటాలు కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగాయి ?.

**ముఖ్య ఉద్యమాలు**

1935: ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్: దళితుల హక్కుల కోసం స్థాపించారు, బిహార్‌లో అంటరాని వర్గాల సమావేశాలు నిర్వహించారు ?.

సివిల్ డిస్‌ఒబిడియన్స్ మూవ్మెంట్ (1930లు): గాంధీజీ నేతృత్వంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహానికి మద్దతు ఇచ్చారు ?.

క్విట్ ఇండియా మూవ్మెంట్ (1942): బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చురుకుగా పాల్గొని, జైలు శిక్ష అనుభవించారు ?.

**ఇతర సేవలు**

1936లో బిహార్ ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీలో చేరి, దళితుల రాజకీయ అవకాశాల కోసం పోరాడారు. 1937 ఎన్నికల్లో బిహార్ శాసనసభ సభ్యుడిగా గెలిచి, లేబర్ మంత్రిగా పనిచేశారు . వీటిని దళితుల సామాజిక, రాజకీయ ఉద్ధరణకు దోహదపడ్డారు.

డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ తెలంగాణలో దళిత ఉద్యమంలో ప్రత్యేకంగా పాల్గొన్నట్లు నిర్దిష్ట కీలక సంఘటనలు చరిత్రలో లేవు, ఎందురగా ఆయన బిహార్‌కు చెందిన దళిత నాయకుడిగా జాతీయ స్థాయిలో పోరాడారు ?.

**తెలంగాణ సందర్భం**

తెలంగాణ (నిజాం రాజ్యం) దళిత ఉద్యమంలో ప్రధాన నాయకులు భాగ్యరెడ్డి వర్మ, అరిగె రామస్వామి, బి.ఎస్. వెంకటరావు వంటివారు కీలక పాత్ర పోషించారు ?.

భాగ్యరెడ్డి వర్మ 1906లో జగన్ మిత్ర మండలి, 1911లో మన్య సంఘం స్థాపించి దళిత విద్య, సామాజిక చైతన్యానికి పనిచేశారు. 1930లో అంటరానితన నిర్మూలన తీర్మానాలు ప్రతిపాదించి, 25 పాఠశాలలు ఏర్పాటు చేశారు ?.జగజీవన్ రామ్ జాతీయ కాంగ్రెస్ నేతగా దళిత సంక్షేమ విధానాలకు సహకరించినప్పటికీ, తెలంగాణకు ప్రత్యేక సంఘటనలు లేవు : ఆది హిందూ మహాసభ హైదరాబాద్ రాజ్యంలో (ప్రస్తుత తెలంగాణ) దళిత ఉద్యమానికి చెందిన కీలక సంస్థ, దళితులను 'ఆది హిందువులు'గా గుర్తించి వారి హక్కుల కోసం పోరాడింది ?.

**స్థాపన వివరాలు**

ప్రారంభ సదస్సు (1921): భాగ్యరెడ్డి వర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మొదటి ఆది హిందూ సదస్సు జరిగింది. బెల్లాంకు చెందిన టి.జె. పాపన్న అధ్యక్షత వహించారు ?.

ప్రాంతీయ మహాసభలు (1921-1924): 1924 వరకు కేశవరావు, వామన్ నాయక్, రాజా ధన్ రాజ్ గిలు వంటి నాయకులు అధ్యక్షులుగా పనిచేశారు స్థాపన (1927): సికింద్రాబాద్‌లో బి.ఎస్. వెంకట్రావు కృషితో ఎం.ఎల్. ఆదయ్య అధ్యక్షతన ఆది హిందూ మహాసభ అధికారికంగా ఏర్పడింది. 1928లో ఆది హిందూ లైబ్రరీ కూడా స్థాపించబడిందిఈ మహాసభ దళితుల విద్య, సామాజిక సమానత్వం, అంటరానితన నిర్మూలనకు పోరాడింది ?. ప్రతి భారతీయుని మదిలో ప్రతి ఒంం ఉండే రూపమే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రతి ఒక్కరు ఆయన అనుసరించిన మార్గాన్ని నడిచిన అభివృద్ధి సలహాల పాటించి దళిత బలహీన వర్గాలకు అత్యున్నత స్థానంలో తీసుకువెళ్లడానికి వేగుచుక్కల వచ్చిన మహానుభావుడు ప్రతి ఒక్క యువతి యువకుడు ఆయన ఒక జీవిత చరిత్ర ఆయన అనుభవించిన కష్టనష్టాలు ఆనాటి అంటరానితనం యొక్క ఘోర అవమానాలను భరించుకొని కూడా దళిత జాతి ఉద్ధరణ కొరకై పోరాడిన మహా యోధుడు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### పటాన్ చెరు లో ఘన నివాళులు అర్పించిన,న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బెందా గ్రామంలో ముమ్మరంగా మురికికాలువల నిర్మాణం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 5:** నారాయణఖేడ్ మండల పరిధిలోని అబ్బెందా గ్రామంలో మురికికాలువల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని సర్పంచ్ అంబికా కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు గ్రామంలో సరైన మురికికాలువల వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసి మురికికాలువల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయిన తర్వాత గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ఈ చర్య ఒక కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ








**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

సంగారెడ్డి, ఏప్రిల్ 05:- భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ ల పూనఉద్ధరణ వెలుగులు విరజెంముతున్న విద్యుత్ దీపాలు.సర్పంచ్. కోడి గంగారాం



**కల్హే ర్. 5.ఏప్రిల్. (ప్రజా జ్యోతి..)**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో నూతన సర్పంచ్ గా ఎన్నుకోబడిన కోడి గంగారం. పాలకవర్గ సభ్యులు. ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలో చెడిపోయిన హైమాస్ లైట్లు పూనఉద్ధరణ పనులను చేపట్టడం జరిగింది గత కొన్ని సంవత్సరాల నుండి పనికి రాకుండా కేవలం అలంకార ఆకారంలో నిల్చున్న కాలు స్తంభాలను ఈరోజు హైమాస్ లైట్లను అమర్చి గ్రామంలో వెలుతురును విరిజింపడానికి కృషి చేస్తున్న సర్పంచ్ కోడి గంగారాం ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ మరియు వార్డు గ్రామంలోని ప్రజలు ధన్యవాదములు తెలుపుచున్నారు ప్రజల సౌకర్యార్థం ప్రజల కొరకు ముందుండి ప్రజా సమస్యలను వెనువెంటనే తీర్చుతున్న యువకులైన సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజలు ధన్యవాదములు తెలుపుతున్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన

**కొండాపూర్ మండలంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి పర్యటన..**



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల పరిధిలోని తేర్పొల్ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సీతారామరావు, రాఘవరెడ్డి పంటలను పరిశీలించారు.రైతులతో నేరుగా మాట్లాడిన ఆయన పంటల పరిస్థితి, సాగు విధానాలు, నీటి వనరుల వినియోగం, మార్కెటింగ్ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలపై అవగాహన కల్పిస్తూ, నీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు.అలాగే యాసంగి పంటలపై వివరాలు సేకరించి, జొన్న సాగు చేస్తున్న రైతు కట్టెల లక్ష్మయ్యతో మాట్లాడి దిగుబడులు, ఖర్చులపై తెలుసుకున్నారు. రైతులు ఎకరానికి 25--30 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నప్పటికీ, ప్రభుత్వం కేవలం 12 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని విన్నవిస్తూ, కనీసం ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్ష ఫలితాలు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే వానాకాలంలో మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని తెలిపారు. అలాగే పంటల మార్పిడి విధానాలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర్ రావు, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బిజెపి జెండాను ఎగురవేసిన మేయర్ కొలగని శ్రీనివాస్....

## బిజెపి కుటుంబ సభ్యులందరికీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### నగర మేయర్ కొలగని శ్రీనివాస్

**ఉమ్మడి కరీంనగర్**

ఏప్రిల్ 6 న 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పీలుపు మేరకు ముందస్తు వేడుకల్లో భాగంగా ఆదివారం రోజున నగర మేయర్ కొలగని శ్రీనివాస్ తీగల గుట్టపల్లి లోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు వరల్డ్ లోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు.బిజెపి సిద్ధాంతం ,నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ నీ తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని ఏలే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వసాన్ని వమ్ము చేయకుండా ముందు కొనసాగుతుందన్నారు. . ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు , దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసి ముందుకుకొనసాగుతుందన్నారు. ప్రధానంగామోడీ 2014లో వచ్చాక దేశంలో ప్రతీ రంగంలోనూ శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు.